క్లుప్తంగా

వరప్రసాద్‌కు అభినందనలు



వరప్రసాద్‌ను అభినందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్‌): వైద్య, విద్య, రాజకీయ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తోన్న ఏపీ మెడికల్‌ బోర్డు డైరెక్టర్‌ దిరిశాల వరప్రసాదరావుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌ సభ్యునిగా నియమించడం అభినందనీయమని ఏపీపీలు ఆచంట వెంకటేశ్వరరావు, డీవీ రామాంజనేయలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొలిమేర హరికృష్ణ పేర్కొన్నారు. వరప్రసాద్‌ను ఆయన నివాసం వద్ద బుధవారం సాయంత్రం కలిసిన నాయకులు ఆయన్ను దుశ్శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మాజీ మంత్రి ఆళ్ల నాని ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చింతాటి వెంకన్న, దేవనపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్‌ కార్డుల అందజేత



మహిళకు రేషన్‌కార్డు అందిస్తున్న జగదీష్‌

ఏలూరు టౌన్‌: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలుస్తూ పేదలకు మేలు చేస్తున్నారని ఏలూరు వన్‌టౌన్‌ 18వ డివిజన్‌ ఇన్‌చార్జి ఇనపనూరి జగదీష్‌ అన్నారు. ఏలూరు రాజీవ్‌గృహకల్ప ప్రాంతంలోని సచివాలయంలో బుధవారం పలువురికి కొత్త రేషన్‌ కార్డులు అందజేశారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆదేశాల మేరకు రాజీవ్‌ గృహకల్ప కాలని, సుబ్రహ్మణ్యస్వామి కాలనీల్లో ఏడు కుటుంబాలకు కొత్తగా రేషన్‌కార్డులు అందజేశామని జగదీష్‌ చెప్పారు. డివిజన్‌లో ఉంటోన్న యానాదుల 23 కుటుంబాలకు ఇప్పటికే కొత్త రేషన్‌కార్డులు అందజేశామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

7, 8 తేదీల్లో దీక్షలు

ఏలూరు (టూటౌన్‌): వీఆర్‌ఏల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7, 8 తేదీల్లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్‌ వద్ద సామూహిక రిలే దీక్షలు చేపట్టనున్నట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాజీ తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఏలూరు, నూజివీడు డివిజన్‌ల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్‌ లింగరాజు, వీఆర్‌ఏల సంఘం జిల్లా కోశాధికారి గంగాధర రావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు ప్రజలకు ‘అమృత్‌’ ధార

- రూ.361 కోట్లతో సురక్షిత తాగునీరు
- అభివృద్ధిలో ఎమ్మెల్యే నాని ముద్ర

ఏలూరు టౌన్‌: ఏలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆళ్ల నాని నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. నగరంలోని ఏడు విలీన గ్రామాలతోపాటు, జగనన్న కాలనీల్లోనూ ప్రజలకు అటల్‌ మిషన్‌ ఫర్‌ రెజ్యూనేషన్‌ అండ్‌ అర్బన్‌ ట్రాన్స్‌ఫర్మేషన్‌ (అమృత్‌) 2.0 పథకంలో ప్రజలకు సురక్షిత నీటిని అందుబాటులోకి తేనున్నారు. ఇందు కోసం రూ.361.55 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. డీపీఆర్‌ సిద్ధం చేసి త్వరలోనే పనులు ప్రారంభించేందుకు ఇంజినీరింగ్‌ అధికారులు సమాయత్తం అవుతున్నారు. ప్రజలకు కుళాయి కనెక్షన్ల ద్వారా సురక్షిత నీరు సరఫరా చేయటం, మురుగునీటి పారుదల వ్యవస్థ, సెప్టిక్‌ నిర్వహణ, నీటి వనరుల నిర్వహణ, నీటి ట్యాంకుల పునర్‌ వ్యవస్థీకరణ వంటి అభివృద్ధి పనులు చేపడతారు. మొత్తం రూ.361.55 కోట్లలో కేంద్రం వాటా రూ.113.25 కోట్లు కాగా, రాష్ట్ర వాటాగా రూ.180.60 కోట్లు. ఆర్థిక సంఘం నిధులు రూ.30.90 కోట్లు, జనరల్‌ ఫండ్‌ నిధులు రూ.36.80 కోట్లు వెచ్చిస్తారు. నీటి సరఫరాకు విలీన గ్రామాల్లో రూ.129.20 కోట్లు, జగనన్న కాలనీల్లో రూ.23.79 కోట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు ఏలూరు నగరంలో రూ.112.18 కోట్లు, జగనన్న కాలనీల్లో రూ.87.98 కోట్లు, ఏలూరు నగరంలో నీటి ట్యాంకులు పునర్‌ వ్యవస్థీకరణకు రూ.8.40 కోట్లు వెచ్చించనున్నారు.



క్యాంపు కార్యాలయంలో అమృత్‌ పథకంపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే నాని (ఫైల్‌)

ప్రజా శ్రేయస్సే లక్ష్యం



ఎమ్మెల్యే ఆళ్ల నాని నాయకత్వంలో ఏలూరు నియోజకవర్గంలో ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, మౌలిక సదుపాయాలు కల్పనకు విశేష కృషి చేస్తున్నారు. నగరంలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తుండగా తాజాగా అమృత్‌ పథకం 2.0తో ప్రజలకు సురక్షిత తాగునీరు అందుబాటులోకి రానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటాలో భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఏకంగా రూ.240 కోట్లు మేర ఖర్చు చేస్తోంది. ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారు.

– మధ్యాహ్నపు బలరాం, సీనియర్‌ నాయకులు, వైఎస్సార్‌సీపీ

విలీన గ్రామాలకు మహర్దశ



ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు గ్రామాలు ఈ ఏడాది జనవరిలో విలీనమయ్యాయి. ఈ గ్రామాల్లోని వేలాది మంది కుటుంబాలకు శుద్ధిచేసిన తాగునీటిని అందించాల్సిన బాధ్యతను ఏలూరు ఎమ్మెల్యే నాని తీసుకున్నారు. ఎమ్మెల్యే నాని ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరుకు భారీ ఎత్తున రూ.361.55 కోట్ల నిధులు మంజూరు చేశారు. అతికొద్దికాలంలోనే ఏలూరు నగరం, విలీన గ్రామాలకు మహర్దశ రానుంది. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే నాని ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.

– మంచెం మైబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్‌, ఏలూరు

ప్రజలకు శుద్ధిచేసిన జలాలు



నగర ప్రజలకు సురక్షిత తాగునీటిని అందిస్తోన్న ఘనత ఎమ్మెల్యే నానికే దక్కుతుంది. మహానేత డాక్టర్‌ వైఎస్సార్‌ హయాంలో 110 ఎకరాల్లో మంచినీటి రిజర్వాయర్‌ ఏర్పాటు చేసి, రూ.90 కోట్లతో గోదావరి జలాలను ఏలూరు నగరానికి సరఫరా చేస్తున్నారు. మరోసారి ఏలూరు విలీన గ్రామాలు, నగరంలోనూ ప్రజలకు శుద్ధి చేసిన జలాలు సరఫరా చేయనున్నారు. మురుగునీటి పారుద వ్యవస్థ ఏర్పాటుకు నగరంలో రూ.112.18 కోట్లు, జగనన్న కాలనీల్లో రూ.87.98 కోట్లు ఖర్చు చేయనున్నారు. టీడీపీ హయాంలో ఒక్క మంచిపని చేసిన దాఖలాలు లేవనే చెప్పాలి.

– బొద్దాని శ్రీనివాస్‌, ఏలూరు నగర అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ

విద్యార్థులూ.. భవిష్యత్‌ పాడుచేసుకోవద్దు

ఏలూరు టౌన్‌: ఏలూరు నగరంలో కళాశాలల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఆకతాయిల ఆగడాలకు చెక్‌ పెడతామని ఏలూరు త్రీటౌన్‌ సీఐ కోమాకుల శివాజీ అన్నారు. ఎస్పీ మేరీ ప్రశాంతి, డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగరంలోని త్రీటౌన్‌ పరిధిలో కళాశాలల వద్ద గస్తీ ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. పలువురు ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్‌ దృష్ట్యా వారి తల్లిదండ్రిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్‌ ఇచ్చి పంపారు. తమ పిల్లల ప్రవర్తనను అదుపులో పెట్టుకోవాలని, ఆకతాయి అల్లరి పనులు చేయకుండా మంచి మార్గంలో నడిచేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ శివాజీ సూచించారు. విద్యార్థులు క్రిమినల్‌ కేసుల్లో ఉంటే భవిష్యత్‌ నాశనం అవుతుందని, అనవసరంగా కేసుల్లో ఇరుక్కుని తమ విలువైన జీవితాలను పాడుచేసుకోవద్దని హితవుపలికారు. ఇష్టారాజ్యంగా రౌడీమూకలతో కలిసి పిల్లలు తిరగకుండా పర్యవేక్షణ చేయాలని శివాజీ కోరారు.



ఏలూరు త్రీటౌన్‌ పరిధిలో తనిఖీ చేస్తున్న సీఐ శివాజీ

నిర్వాసితులను ఆదుకోవాలి

ఏలూరు (టూటౌన్‌): వరద ముంపుతో నష్టపోయిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో బుధవారం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్‌ అధ్యక్షతన నిర్వహించిన ఏలూరు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.15 వేలు పరిహారం చెల్లించాలని కోరారు. ఆగస్టు 3న జరిగే మన్యం బంద్‌కు మద్దతును ప్రకటించారు. నాయకులు ప్రసాద్‌, లింగరాజు, రామకృష్ణ, రాజు, నాగమణి మాట్లాడారు.

ఆసుపత్రిలో పింఛన్‌ అందజేత



ఏలూరు అశోక్‌నగర్‌కు చెందిన గారపాటి వెంకటేశ్వరరావు గుండె శస్త్రచికిత్స చేయించుకని ఏలూరు శివారు ఆశ్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వద్దకు వలంటీర్‌ షేక్‌ నాగూర్‌బీ వెళ్లి వృద్ధాప్య పింఛన్‌ అందించింది. ఆసుపత్రికి వచ్చి పింఛన్‌ అందించిన వలంటీర్‌కు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. – సాక్షి ఫొటోగ్రాఫర్‌/ ఏలూరు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఏలూరు (టూటౌన్‌): వైఎస్సార్‌ సంపూర్ణ పోషణ పథకంలో అందజేసే పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని 44వ డివిజన్‌ కార్పొరేటర్‌ పొలిమేర దాసు అన్నారు. స్థానిక గన్‌బజార్‌ కబాడీగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో పి.హైమావతి, పి.సీయోను అధ్యక్షతన వైఎస్సార్‌ సంపూర్ణ పోషణ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాసు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్నారులకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. ఐసీడీఎస్‌ సూపర్‌ వైజర్‌ మౌనిక మాట్లాడుతూ పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డి.అన్నపూర్ణ, బి.స్వర్ణలత, గర్భిణీలు, బాలింతలు ఎస్‌కే నస్రీం, ఎస్‌ అప్సర్‌, బి.గంగ, బి.భవాని, జి.యామిని, ఆర్‌ ఎస్‌కే నశ్రీం, ఎండీ వహీదా, ఎస్‌కే ఆశ తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారాన్ని అందిస్తున్న కార్పొరేటర్‌ దాసు

సర్కారు బడుల్లో నాణ్యమైన ఆహారం

ఏలూరు టౌన్‌: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ స్కూళ్లకు వెలుగు వచ్చిందని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందుతోందని ఏలూరు ఏడో డివిజన్‌ కార్పొరేటర్‌ పిల్లంగోళ్ల శ్రీదేవి అన్నారు. ఏలూరు వన్‌టౌన్‌లోని శ్రీకృష్ణదేవరాయ నగరపాలక పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. మధ్యాహ్న భోజనం అమలుపై ఆరా తీశారు. శ్రీదేవి స్వయంగా పిల్లలకు భోజనాన్ని వడ్డించారు. పిల్లలతో మాట్లాడారు. ఆహార పదార్థాల నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. గతంలో ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లేందుకు పిల్లలు ఆసక్తి చూపించేవారు కాదని, మధ్యాహ్న భోజన పథకంలో ఆహారం తినాలంటే భయపడే పరిస్థితి ఉండేదని శ్రీదేవి గుర్తుచేశారు. నేడు జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లలకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్‌ పాఠశాలలకు దీటుగా నాడు–నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. నగరపాలక పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పిల్లలతో క్లాస్‌రూమ్స్‌ కళకళలాడుతున్నాయని చెప్పారు. పిల్లలకు ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని శ్రీదేవి కోరారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్‌ శ్రీదేవి

నేటి నుంచి ప్రేమ్‌ మసంద్‌జీ పర్యటన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి, అంతర్జాతీయ మోటివేషనల్‌ స్పీకర్‌ ప్రేమ్‌ మసంద్‌జీ ఈ నెల 3 నుంచి నగరంలో పర్యటిస్తారని బ్రహ్మకుమారీస్‌ ఏలూరు శా నిర్వాహకురాలు బీకే లావణ్య తెలిపారు. స్థానిక బ్రహ్మకుమారీ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రేమ్‌ మసంద్‌జీ ప్రపంచంలోని అనేక దేశాల్లో పర్యటించి దాదాపు 10 వేలకు పైగా ప్రసంగాలు చేశారన్నారు. నగరంలోని వివిధ వర్గాలకు ప్రయోజనం కలిగేలా ఆయా ప్రాంతాల్లో ఆయన ప్రసంగాలు చేస్తారన్నారు. 4వ తేదీన బ్రహ్మకుమారీస్‌ కార్యాలయంలో కుటుంబంపై మహిళ ఆరోగ్య ప్రభావం, క్యాన్సర్‌ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల శారీరక, మానసిక, భావోద్వేగ, ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. మధ్యాహ్నం సీఆర్‌ఆర్‌ ఇంజినీరింగ్‌ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తారన్నారు. 5న ఆశ్రం కళాశాలలో, 6న సీఆర్‌ఆర్‌ అటానమస్‌ కళాశాలలో ప్రైవేట్‌, ప్రభుత్వ ఉపాధ్యాయులకు, 7న ఉదయం రామచంద్ర ఇంజినీరింగ్‌ కళాశాలలో, మధ్యాహ్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో, 8న సెయింట్‌ జోసఫ్‌ డెంటల్‌ కళాశాలలో ఆయన ప్రసంగం ఉంటుందని చెప్పారు. అధిక సంఖ్యలో పాల్గొని ప్రయోజనం పొందాలని కోరారు. సమావేశంలో బ్రహ్మకుమారీస్‌ ఏలూరు నగర శాఖ ప్రతినిధులు ఎంబీఎస్‌ శర్మ, బీకే లక్ష్మీ నారాయణ, బీకే నరసింహరావు పాల్గొన్నారు.

చెట్టు పట్టాలు మంజూరు చేయాలి

ఏలూరు రూరల్‌: దళిత రైతులకు చెట్టు పట్టాలు మంజూరు చేయాలని దళితసేన అధ్యక్షులు జిజ్జు వరపు రవిప్రకాష్‌ కోరారు. బుధవారం ఏలూరులో జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్రదామాను దళితసేన ఏలూరు జిల్లా మహిళ అధ్యక్షురాలు బేతాళ జయసుధ, చీలి మోహనరావు, లక్కపాము చంటి, ఫిరంగుల ఈదియా, రమణ డీఎఫ్‌ఓను కలిసి వినతిపత్రం అందించారు. లింగపాలెం మండలం తోచలకరాయుడుపాలెంలో 24 మంది దళితులకు సర్వే నెంబర్‌ 1 భూముల్లో జీడిమామిడి సాగుకు అనుకూలంగా చెట్టు పట్టాలు అందించాలని కోరారు.

ఖాతాదారుల నమ్మకంతోనే సేవలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక ది ఏలూరు కో ఆపరేటివ్‌ అర్బన్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌ (టికు బ్యాంకు) ఖాతాదారుల విశ్వాసంతోనే సేవలు నిర్వహిస్తోందని ఆ బ్యాంక్‌ చైర్మన్‌ అంబికా ప్రసాద్‌ తెలిపారు. బ్యాంక్‌ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.అచ్యుతరావు పర్యవేక్షణలో బుధవారం బ్యాంక్‌ ఆవరణలో 110వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసాద్‌ మాట్లాడుతూ తమ బ్యాంక్‌ ఇప్పటి వరకూ రూ.210 కోట్ల టర్నోవర్‌కు చేరిందన్నారు. రూ.88.50 కోట్ల రుణాలు అందించిందని చెప్పారు. ఖాతాదారులు తమ బ్యాంకులో రూ.120.50 కోట్లు డిపాజిట్లు చేశారన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో తమ బ్యాంక్‌ ద్వారా రూ.250 కోట్ల వ్యాపారం చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారమన్నారు. త్వరలో తమ బ్యాంకు శాఖను విజయవాడలోని కానూరులో ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. తొలుత బ్యాంక్‌ వ్యవస్థాపకుడు వల్లూరు రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్యాంక్‌ డైరెక్టర్లు పటగర్ల నాగభూషణ రావు, వక్కలగడ్డ మారుతి ప్రసాద్‌, చుండూరు ఆంజనేయ స్వామి, కారంశెట్టి రమేష్‌ బాబు, ప్రొఫెషనల్‌ డైరెక్టర్‌ సీఏ జోశ్యుల రాధాకృష్ణ, ఏజీఎం బాలభాస్కర్‌, ఏఓ ఎం.మదన్‌ మోహన్‌, బ్రాంచ్‌ మేనేజర్‌ జి.ధనుంజయరావు, పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	150	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	40	చిక్కుడు కాయలు	48
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	07-10
బెండకాయలు	50	కంద	40
పచ్చిమిర్చి	60-74	బీట్‌రూట్‌	40
కాకర కాయలు	34	కీరా దోస	40
బీరకాయలు	44	ఫ్రెంచ్‌బీన్స్‌	36
బీరకాయలు (పందిరి)	54	అల్లం	180-270
క్యాబేజీ	28	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్‌	40	పాలకూర	12
దొండకాయలు	26	చుక్కకూర	12
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	24	గోంగూర	07
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	28	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్‌	100
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	44

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్‌ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్‌ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	36
ఏలూరు –బీహెచ్‌ఈఎల్‌ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	38
ఏలూరు – బీహెచ్‌ఈఎల్‌ (అమరావతి)	22.00	36
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	35

సూపర్‌ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్‌ నంబర్‌	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్‌	21.45	4820	23
ఏలూరు –బీహెచ్‌ఈఎల్‌ వయా కే.కోట	19.30	4796	29
ఏలూరు –బీహెచ్‌ఈఎల్‌ వయా రామచంద్రపురం	19.45	4798	30
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	26
ఏలూరు –ఈసీఐఎల్‌	22.30	4814	18
ఏలూరు – బీహెచ్‌ఈఎల్‌	22.15	34820	38
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	రద్దు
ఏలూరు –తిరుపతి	16.00	4830	33

నేడు సర్వసభ్య సమావేశం

దెందులూరు: దెందులూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అధ్యక్షతన గురువారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో జరిగే సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు.

నేడు కొబ్బరి రైతుల సమావేశం

పెదవేగి : ఏలూరు, పవర్‌ పేట, డాక్టర్‌ చెన్నకేశవుల రంగారావు వీధిలోని రైతు సంఘం జిల్లా కార్యాలయం హాల్‌లో గురువారం ఉదయం 10 గంటలకు కొబ్బరి రైతుల జిల్లా సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌, కొబ్బరి రైతుల సంఘం నాయకులు గుడిబండి రమేష్‌ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

డ్రెయిన్‌ అభివృద్ధి పనుల పరిశీలన

పెదపాడు : మండలంలోని ముప్పర్రు కాశీ కాలువ పూడికతీత పనులను దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్‌ ఘంటా పద్మశ్రీ బుధవారం పరిశీలించారు. కొత్తూరు నుంచి ముప్పర్రు వరకు నీటి సరఫరా సరిగా లేకపోవడంతో సాగు, తాగునీరుకు ఇబ్బందులు పడుతున్నామని 30 ఏళ్లుగా ఎవరూ మరమ్మతులు చేపట్టలేదని అబ్బయ్యచౌదరి దృష్టికి తీసుకురావడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానిక నాయకుడు అక్కినేని రాజశేఖర్‌ను ఆదేశించారు. దీంతో గత 10 రోజులుగా ఈ డ్రెయినేజీ పనులు హుటాహుటీన చేపట్టారు. 4 కిలో మీటర్ల మేర ఉన్న ఈ డ్రెయినేజీ అభివృద్ధికి అబ్బయ్యచౌదరి తన సొంత నిధులు వెచ్చించి మరమ్మతులు చేపట్టడంపై స్థానిక నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనకదుర్గాప్రసాద్‌, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా బీసీ సెల్‌ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైస్‌ మిల్లర్స్‌ అసోషియేషన్‌ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌ చౌదరి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్‌, కోట గోవర్ధన్‌, ఇల్లూరి రాజు, ఎంపీటీసీ అనిల్‌, దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నర్సింహరావు(నాని), కడిమి గోవిందరావు పాల్గొన్నారు.



డ్రెయిన్‌ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

IN THE COURT OF THE HONBLE VII ADDL DISTRICT JUDGE, ELURU
I.A.No.502/2023, O.S.NO.171/2016
Beetween
Sri. Gullupalli Raju --- Petitioner/Plaintiff
and
Smt. lankapalli Vijaya Lakshmi and Others — Respondents- Dedendant.
పై నంబరు పెటిషన్‌ లో 3వ ,4వ రెస్పాండెంట్‌ లయిన R3. Sri Shahul Hameed Syed Baji S/o. Shahul Ammer, R4. Smt. Sk. Sabina Parveen, W/o.Shahul Hameed Syed Baji, D.No.147-12, Pappu Towere Road, Nethaji Nagar, B.D. Colony Gattu Down, Eluru City , Eluru Dist. అనువారికి నోటీసులు అసలు కొరకు ది. 04.08.2023 వాయిదా వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు తెలుపుకోగలరు లేని యెడల వారి పరోక్షమందు పెటిషన్‌ సంగతులు తీర్మానించెదరు.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
E SRINIVASA BABU
Advocate,
ఏలూరు. Ameenapet, Eluru W.G.Dist.
02.08.2023 Ph : 08812 - 239498

అర్హులకు సంక్షేమ లబ్ధి అందించడమే లక్ష్యం

పెదపాడు : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని పాతముప్పర్రు గ్రామంలో జెడ్పీ చైర్‌పర్సన్‌ ఘంటా పద్మశ్రీతో కలిసి బుధవారం రాత్రి ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అబ్బయ్యచౌదరి దృష్టికి తీసుకువచ్చారు. డ్రెయినేజీలు నిర్మించాలని, రహదారులు అభివృద్ధి చేయాలని, ఇళ్ల, ఇంటిలోను అందించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలకు సక్రమంగా పథకాలు చేరవేస్తున్న వలంటీర్లపై కొందరు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలు నిజాలు తెలుసుకుని వారిని ఛీకొట్టడం ఖాయమన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనకదుర్గాప్రసాద్‌, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా బీసీ సెల్‌ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైస్‌ మిల్లర్స్‌ అసోషియేషన్‌ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌ చౌదరి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్‌, సర్పంచ్‌ మెడబలిమి స్వరూపరాణి సంతోష్‌, మాజీ సర్పంచ్‌ మెడబలిమి సంతోష్‌కుమార్‌, కొండే లాజరు, బత్తుల ఏసురాజు, మెడబలిమి జాన్సన్‌, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి